# గ్యాస్‌పై టెన్షన్..!!

....ఆన్లైన్లో బుక్ చేసుకున్న వారికి సకాలంలో గ్యాస్ పంపిణీ చేస్తున్నాం


....వినియోగదారులు ఎలాంటి ఆందోళన చెందవద్దు

....ఎవరూ గ్యాస్ ఏజెన్సీ వద్దకు వచ్చి వేచి చూడరాదు

....అనవసరంగా గ్యాస్ బుక్ చేయవద్దు

....ఇంటి వద్దకే గ్యాస్ డోర్ డెలివరీ చేయబడుతుంది

.... అనంత జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ స్పష్టం.




సీమ వార్త

తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 | శనివారం 21 మార్చి 2026




## ఉగాది ఉత్సవంగా

# నిమ్మల శ్రీధరుని ఎద్దుల పోటీలు..!!

జిల్లాస్థాయిలో ...ఉగాది రాతి దూలం లాగుడు పోటీలు.... గోరంట్ల లో ఆదరహో.

సిఐ బోయ శేఖర్ చేతుల మీదుగా విజేతలకు బహుమతుల అందజేత.

హాజరైన...టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, జిల్లా కార్యదర్శి నరేష్.

అశేష జనం మధ్య ఉగాది కానుకగా ఎల్లమ్మ గుడి వద్ద పోటీలు.

మంత్రి సవితమ్మ పేరిట సొంత డబ్బుతో వేడుకలు నిర్వహించిన... టిడిపి నేత నిమ్మల శ్రీధర్.







# బాబుతోనే జాబు అదే నిజం..!



....రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత.

ఏటా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు.. ఉగాది సందర్భంగా జాబ్ క్యాలెండర్ విడుదల.

మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్... గతేడాది మెగా డీఎస్సీతో 16 వేల టీచర్ పోస్టుల భర్తీ.

6 వేలకు పైగా పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల నియామకం.

20 లక్షల ఉద్యోగాల కల్పనకు కట్టుబడి ఉన్నాం.

మాట తప్పిన జగన్... హామీని నిలబెట్టుకున్న లోకేశ్.

ఉద్యోగాల భర్తీ అంటూ యువతకు జగన్ మోసం : మంత్రి సవిత.

# అభివృద్ధి.. సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్ళు!









....శ్రీ పరాభవ నామ ఉగాది వేడుకల్లో పాల్గొన్నా మంత్రి సవిత ,జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ,జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

.....ఉట్టిపడిన తెలుగు సంప్రదాయం

....ఆలోచింపజేసిన కవి సమ్మేళనం.. పంచాంగ శ్రవణం

......అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

# మీ ఎమర్జెన్సీ నిర్ణయం... మా ప్రాణం మీదకొస్తోంది.

..... సెలవు అన్నారు ఊరెళ్ళాం.. అంతలోనే డ్యూటీ అన్నారు... ఆత్రంగా వెళుతుండగా రోడ్డు ప్రమాదం.

.... గోరంట్ల వద్ద ప్రమాదానికి లోనైనా ఉపాధ్యాయుడు వేమ నారాయణ.

.... బాధితులను పరామర్శిస్తూ ప్రభుత్వం నిర్ణయాన్ని ఖండించిన... యూనియన్ జిల్లా అధ్యక్షులు నీలం అశోక్.

గోరంట్ల మార్చి 20 సీమ వార్త

ప్రభుత్వం ఈనెల 19 న ఉగాది సందర్భంగా , రంజాన్ సందర్భంగా 20 న పాఠశాలలకు మరియు ప్రభుత్వ కార్యాలయాలకు మొదట సెలవును ప్రకటించడం జరిగింది. దీనివలన ఉద్యోగ ఉపాధ్యాయులందరూ సొంత ఊర్లకి , మరియు బంధువుల ఊర్లకి వెళ్లడం జరిగింది. 20వ తేదీన పని దినంగా పరిగణించాలని, రంజాన్ సెలవును 21 కి మార్చడం జరిగిందని శుక్రవారం తెల్లవారుజామున అప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేశారు. దీని మూలంగా ఉద్యోగులు మరియు ఉపాధ్యాయులు సుదూర ప్రాంతాల నుండి తాము పనిచేస్తున్న పాఠశాలలు మరియు కార్యాలయాలకు నిర్ణీత సమయంలో చేరుకోవాలని తెల్లవారుజామున హుటా హుటిన బయలుదేరి ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం సుమారు 6 గంటల 30 నిమిషాలకు మడకశిర మండలం నీలకంఠాపురం ఉన్నత పాఠశాలలో తెలుగు పాఠశాల సహాయకులుగా విధులు నిర్వర్తిస్తున్న + వేమ నారాయణ అనే ఉపాధ్యాయునికి ప్రమాదం జరిగింది. ఈయన ఈటీవలే ప్రభుత్వం నిర్వహించిన ఉపాధ్యాయ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ విజేతైన సత్యసాయి జిల్లా జట్టు సభ్యుడుగా కూడా ఉన్నాడు. ఈయన ఉగాది పండుగ పర్వదినాన కుటుంబ సమేతంగా సొంత ఊరు అయిన తనకల్లు మండలం కేటి పల్లికి వెళ్లడం జరిగింది. రెండు రోజులపాటు సొంత ఊర్లో గడిపి శనివారం పాఠశాలకు వెళదామనుకున్నారు. అధికారుల అత్యవసర ఆదేశాలతో శుక్రవారం తెల్లవారుజామున 4:30 గంటలకే ద్విచక్ర వాహనంపై ఒంటరిగా బయలుదేరి వస్తుండగా గోరంట్ల దాటగానే ఆర్ పి వి సరోవర్ విల్లాస్ వద్ద ఒక స్థానిక ఆటో రాంగ్ రూట్ లో వచ్చి ఢీకొనడంతో తలకు గాయాలతో పాటు తన కుడికాలు పూర్తిగా విరిగిపోయే పరిస్థితి వచ్చింది. ఈ విషయాన్ని తెలుసుకున్న వెంటనే ఏపీ సిపిఎస్ ఈఏ సంఘ నాయకులు నీలం అశోక్ , బాలకృష్ణ , రవీంద్రలు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లి ప్రథమ చికిత్సను చేయించడం జరిగింది. తదుపరి స్థానిక



పోలీస్ స్టేషన్ నందు ప్రమాదానికి కారణమైన ఆటోపై కేసు నమోదు చేయించి , ప్రమాద బాధితుడని బంధువులకు అప్పగించి బెంగళూరు స్పర్శ్ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఇకనుండి అయినా అధికారులు ఇలాంటి తొందరపాటు నిర్ణయాలు మానుకోవాలని , ఏ నిర్ణయమైనా ముందు రోజే తీసుకోవాలని , అలాంటి అత్యవసర సందర్భాల్లో పరిహారపు సెలవు ప్రకటించి కుందేలను శారీరక మరియు మానసిక ఒత్తిడి నుండి విముక్తి కలిగించాలని కోరడమైనది.

# జామియా మసీదుకు బాడీ ఫ్రీజర్ వితరణ

**ఓబులదేవరచెరువు (మార్చి21)సీమవార్త:** మండల కేంద్రమైన ఓడీ చెరువులోని జామియా మసీదుకు ఆమడగూరు మండలం మహమ్మదాబాద్ కు చెందిన పాలగిరి కబీర్ సయ్యద్ (కబీర్ జ్యువెలర్స్ ఓడిసి), పాలగిరి సయ్యద్ ఆసిఫ్ భాష,పాలగిరి సయ్యద్ జాకీర్ కుటుంబ సభ్యులు బాడీ ఫ్రీజర్(మృతదేహాల కోసం వాడే)ను వితరణ చేశారు. మత పెద్దలైన తుమ్మల మహబూబ్ బాషా,షామీర్ భాష, నిజాం వలి,ఆరిఫ్,షబ్బీర్ భాష,మౌలాలి,అబుల్ హుస్సేన్ తదితరుల సమక్షంలో బాడీ ఫ్రీజర్ ను అందజేశారు. ఈ సందర్భంగా దాతలు, మత పెద్దలు మాట్లాడుతూ.... ఈ బాడీ ఫ్రీజర్ ను ఓడిసి మండల వాసులే కాకుండా అవసరం మేరకు కులమతాలకు అతీతంగా సమీప మండల వాసులు కూడా వినియోగించుకోవచ్చు అన్నారు. అనంతరం పెద్దలు మాట్లాడుతూ.... మృతదేహాలకు ఉపయోగపడే బాడీ ఫ్రీజర్ ను దాతలు ముందుకు వచ్చి అందివ్వడం సంతోషంగా ఉందన్నారు. నిరుపేదల ఇళ్లల్లో ఎవరైనా మృతి చెందితే బాడీ ఫ్రీజర్ను కదిరి లేదా ఇతర ప్రాంతాల నుంచి నగదు చెల్లించి తెచ్చుకోవాల్సి అవసరం వస్తుందన్నారు. అయితే ఇందుకు తగిన డబ్బు లేక నిరుపేదలు ఇబ్బంది పడతారన్నారు. ఈ విషయాన్ని గుర్తించి దాతలు బాడీ ఫ్రీజర్ను ఇవ్వడం తో ఇది ఎంతో



ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఓడిసి మండల వాసులే కాకుండా ఇతర మండలాల వాసులు కూడా అవసరం మేరకు... జామియా మసీదు పెద్దలను సంప్రదించి ఉచితంగా తీసుకు వెళ్ళవచ్చు అన్నారు.

# పుట్టపర్తి శిల్పారామంలో అంబరాన్నంటిన ఉగాది సంబరాలు.

...అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు

- ముఖ్య అతిథులుగా ఆర్డీవో సువర్ణ, పట్టణ ప్రముఖులు హాజరు.

- నృత్యాలు ప్రదర్శించిన చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేత.

జిల్లా బ్యూరో పుట్టపర్తి మార్చి20 (సీమవార్త) :-

ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి శిల్పారామంలో నిర్వహించిన ఉగాది సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. గురువారం శిల్పారామం ఏవో ఖాదర్ వలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పండుగ రోజు సాయంత్రం పురోహితుడు నాగరాజు శర్మ పంచాంగం చదివి వినిపించారు. అనంతరం సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు చిన్నారులు తమ నృత్య ప్రదర్శనలతో వీక్షకులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, పట్టణ ప్రముఖులు సామకోటి ఆదినారాయణ, రామ్ లక్ష్మణ్ సోదరులు, లోచర్ల విజయభాస్కర్ రెడ్డి, బేకరీ నాయుడు తదితరులు హాజరయ్యారు. ఈ సంబరాల్లో పుట్టపర్తికి చెందిన వాసవి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు శాస్త్రీయ, జానపద నృత్యాలు ప్రదర్శించారు. ధర్మవరానికి చెందిన కుమారి శివజ్యోతి కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. అలాగే ఎనుములపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల డాన్సులు వీక్షకుల ఉత్సాహాన్ని రెట్టింపు చేశాయి. అనంతరం బుక్కపట్నం ( బ్రాహ్మణపల్లి ) ఎం.జె.పి స్కూల్ విద్యార్థులు చేసిన ఆపరేషన్ సింధూర్ ప్రదర్శన దేశభక్తిని చాటుకుంది. ఈ సందర్భంగా వక్తలు



మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్స అంటూ...తెలుగు సంవత్సరాది పండుగ అయిన ఉగాది విశిష్టతను చాలా చక్కగా వివరించారు. నవ సమాజంలో, అత్యాధునిక టెక్నాలజీతో ఉన్న ఈ జనరేషన్ పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. పూర్వం నుంచి ఆనవాయితీగా వస్తున్న తెలుగు వారి సాంప్రదాయాలను గౌరవిస్తూ,తెలుగు పండుగలను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. స్థానికులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి రావడంతో శిల్పారామంలో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో శిల్పారామం సిబ్బంది రాజేశ్వరి,భాస్కర్ రెడ్డి,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## తమ డిమాండ్లను నెరవేర్చాలని మంత్రి లక్ష్మీ హెబ్బాల్‌కు ఎఐఎంఎస్ఎస్ విజ్ఞప్తి

**బళ్లారి, మార్చి 20సీమవార్త:** మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ గౌరవ మంత్రి శ్రీమతి లక్ష్మీ హెబ్బాల్‌కు వివిధ డిమాండ్లతో వినతిపత్రం సమర్పణ 'అఖిల భారత మహిళా సాంస్కృతిక సంస్థ' (ఎ ఐ ఎం ఎస్ ఎస్) రాష్ట్ర కమిటీకి చెందిన ప్రతినిధి బృందం, రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి శోభా ఎస్. నాయకత్వంలో, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ గౌరవ మంత్రి శ్రీమతి లక్ష్మీ హెబ్బాల్‌ను కలిసింది. సోషల్ మీడియా ప్రభావం, 'శక్తి యోజన' స్మార్ట్ కార్డులు మరియు మరికొన్ని ఇతర అంశాలను ఈ సందర్భంగా వారు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మహిళలు మరియు పిల్లలపై పెరుగుతున్న అకృత్యాలను అరికట్టాలని, అలాగే ఇటీవల విడుదలైన'ఘుఎంఱని', 'ఖఱ ఐఱఎవజఱశ్రీ' వంటి చిత్రాలలో మహిళలను అభ్యంతరకరంగా చిత్రీకరించడాన్ని, క్రూరత్వాన్ని కీర్తించడాన్ని వ్యతిరేకిస్తూ ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. తమ డిమాండ్లన్నింటికీ మంత్రి సానుకూలంగా స్పందించారని, సోషల్ మీడియా ప్రభావంపై సమగ్ర చర్చ కోసం త్వరలోనే ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని ఆ సంస్థ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి తెలిపారు.




## సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన సమావేశానికి హాజరైన రాజ్యసభ సభ్యులు

**బళ్లారి, మార్చి 20 సీమవార్త:** కర్ణాటక భవన్‌లో ముఖ్యమైన సాగునీటి ప్రాజెక్టులపై ఏర్పాటు చేసిన సమావేశానికి రాజ్యసభ సభ్యులు డాక్టర్ సయ్యద్ నాసిర్ హుస్సేన్ హాజరయ్యారు. ఈ సమావేశానికి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ మంత్రి ఎం.బి. పాటిల్, న్యాయ మరియు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి హెచ్.కె. పాటిల్, చిన్న నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఎస్. బోస్ రాజు, న్యూఢిల్లీలో కర్ణాటక ప్రత్యేక ప్రతినిధి టి.బి. జయచంద్ర మరియు న్యాయ నిపుణుల బృందం పాల్గొన్నారు. అప్పర్ కృష్ణా ప్రాజెక్టు 3, మేకేదాటు మరియు మహదాయి వంటి ప్రధాన సాగునీటి ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతులు పొందడంపై ఈ చర్చలు ప్రధానంగా కేంద్రీకృతమయ్యాయి. అవసరమైన అనుమతుల కోసం ఒత్తిడి తీసుకురావడానికి అఖిలపక్ష ప్రతినిధి బృందం గౌరవ ప్రధానమంత్రిని మరియు కేంద్ర జలశక్తి శాఖ మంత్రిని కలవాలని నిర్ణయించింది; ఈ మేరకు సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేశారు.



## అర్ధాంతంగా ఆగిన రోడ్డుకు మహర్దశ.. హైవే నుంచి ఆ పల్లెకు రహదారి.

... రూ, 60 లక్షలతో జీనం వాండ్లపల్లి రోడ్డు నుంచి కొత్త బయన్నపల్లికి తారు రోడ్డు.

... పనులు ప్రారంభించిన....కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, జిల్లా కార్యదర్శి నరేష్.



గోరంట్ల మార్చి 20 సీమ వార్త.



మండలంలోని పులేరు పంచాయతీ పరిధిలోని కొత్తబయన్న పల్లి గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్ పథకం కింద ? 60 లక్షల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణం గుత్తా బాలకృష్ణ చౌదరి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించడంజరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర డైరెక్టర్ సోమశేఖర్ జిల్లా కార్యదర్శి నరేష్ కుమార్ పాలసముద్రం సింగల్ విండో అధ్యక్షులు బెల్లాల చెరువు చంద్ర గోరంట్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ సరోజనాగేనాయక్ 5మ్యాన్ కమిటీ సభ్యులు నిమ్మల చంద్రశేఖర్,మార్కెట్ యార్డ్ డైరెక్టర్స్ తిరుపాల్ రవిమోహన్ నాయక్, నిమ్మల శ్రీధర్,బీజేపీ జనసేన అధ్యక్షులు లక్ష్మీనారాయణ సంతోష్,బీసీ సెల్ మండల అధ్యక్షులు వెంకటరమణ మేధావి సంఘము అధ్యక్షులు నరసింహాప్ప, పులేరు చెరువు సంఘము అధ్యక్షులు జనార్ధన రెడ్డి, పూలేరు చంద్రారెడ్డి అజముతుల్లా గిరిధర్ గౌడ్ పసుపులేటి శ్రీనివాసులు ఉమాశంకర్,కావేరి హొసేన్ ఖాన్,కూరబ మల్లిఖార్జున ప్రతాప్ నాయుడు అనిలకుమార్ గంగరాజు నరసింహ గోరంట్ల మండల కూటమి నాయకులు మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## పాఠశాలకు వాటర్ ట్యాంక్ అందజేత

టి సుండుపల్లి మార్చి 20 సీమ వార్త

మానవత సంస్థ కార్యవర్గ సభ్యుడు మేకల ఉస్మాన్ బాషా దాతృత్వంతో తిమ్మసముద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఉర్దూ)కు 500 లీటర్ల వాటర్ ట్యాంక్‌ను అందజేశారు. విద్యార్థులకు తాగునీటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ సహాయం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, స్థానికులు ఆయన సేవా మనోభావాన్ని అభినందించారు. మానవత సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ సమాజంలో అవసరమైన చోట సహాయం అందించడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ వాటర్ ట్యాంక్ ద్వారా పాఠశాలలో తాగునీటి సౌకర్యం మెరుగుపడి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, మానవత సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



## పకృతి వ్యవసాయం రైతులకు లాభం



సుండుపల్లె, మార్చి20 సీమ వార్త

మండల పరిధిలోని రైతు రామ్మోహన్ పొలంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో భాగంగా ప్రీ-మాన్సూన్ డ్రై సోయింగ్ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 4 ఎకరాల్లో ఎకరాకు 25 కిలోల నవధాన్య విత్తనాలను గోమయం, గోమూత్రం, ఎర్రమట్టి వంటి సహజ పదార్థాలతో గుళికలుగా తయారు చేసి చల్లారు. ఈ సందర్భంగా వ్యవసాయ నిపుణులు మాట్లాడుతూ, వర్షాకాలానికి ముందే విత్తనాలు వేయడం వల్ల మొదటి వర్షంతోనే వేగంగా మొలకలు వచ్చి పంటలు బలంగా పెరుగుతాయని తెలిపారు.

## దుర్గమ్మకు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన భక్తులు

ధర్మవరం రూరల్ మార్చి 20 (సీమవార్త):

ధర్మవరం ప్రజలు భక్తి శ్రద్దలతో కొలిచే దైవం ధర్మవరం దుర్గమ్మ దేవత ని మహిళలు, చేనేతలు, స్థానిక ప్రజలు అందరూ అమ్మవారిని భక్తి శ్రద్ధ లతో కొలుస్తారు. అమ్మవారికి బళ్లారి దుర్గమ్మ సోదరి అవుతుంది అని పెద్దలు చెబుతారు. ప్రతీ మంగళవారం, శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారు. ఉట్లమాను సందర్భంగా పరుష వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని ఉట్లమాను కమిటీ ప్రెసిడెంట్ బోయ నరసింహులు, మరియూ ముత్యాలు, నారాయణ తదితరులు పేర్కొన్నారు. దుర్గమ్మ తల్లి ఆలయానికి ఎంతో ప్రాచీన చరిత్ర ఉందని మాజీ ఆలయ కమిటీ అధ్యక్షులు తోట లక్ష్మప్ప పేర్కొన్నారు. ధర్మవరం దుర్గమ్మ తల్లి చేనేత పరిశ్రమ చల్లగా కాపాడే దైవం అని రాష్ట్ర చేనేత నాయకులు గిర్రాజు నాగేష్ పేర్కొన్నారు. అమ్మవారి చల్లని దీవెనలు ధర్మవరం ప్రజలకు ప్రతినిత్యం వుంటాయని శుక్రవారం అమ్మవారికి బోనాలు సమర్పించిన బోయవీధి మహిళలు పేర్కొన్నారు



## ఘనంగా ఉట్లమాను పోటీలు



**ధర్మవరం రూరల్ మార్చి 20 (సీమవార్త):**
ధర్మవరం దుర్గమ్మ ఆలయం వద్ద శుక్రవారం ఘనంగా జరిగిన ఉట్లమాను ఉత్సవ పోటీలను దుర్గమ్మ ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఎంతో ఉత్కంఠంగా సాగిన పోటీలలో విజేతలు గా ఇద్దరు యువకులు నిలిచారు. వారిలో ధర్మవరం పట్టణానికి చెందిన మద్దినేని చరణ్ ,మందల జనార్దన్ ఇద్దరు విజేతలు గా గెలుపొందారు. వీరిని ఉట్లమాను కమిటీ ప్రెసిడెంట్ బోయ నరసింహులు, ముత్యాలు, నారాయణ, తదితరులు అభినందించారు. ఈ పుట్లమాను పోటీల ఉత్సవశీ తిలకించడానికి ధర్మవరం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామి



**మడకశిర మార్చి 20 సీమ వార్త** :పట్టణంలో కో ఆప్షన్ మెంబర్ ఫక్రుద్దీన్ 10 రోజుల ఉపవాస దీక్షలో ఉన్న సందర్భంగా పట్టణంలోని మసీదులో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎం తిప్పేస్వామి . మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి పాల్గొని మసీదులో ఒక్కొక్కరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు .మన ముస్లిం సోదరులు మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామిని శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ తనయుడు జయరాజు, వైస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి, అక్రమ్ ఖాన్, ఆన్సర్ ఖాన్ ,సాన ఉల్లా, నవీద్ హరుణ్ భాషా, అబూ, కౌన్సిలర్ శీనా, అంజన్, రాజేష్ ,పట్టణ సోషల్ మీడియా కన్వినర్ నవీన్, జిల్లా పంచాయతీ రాజ్ కార్యదర్శి ఆంజనేయులు, సీనియర్ నాయకులు సుధీర్ రెడ్డి, చీపులేటి చంద్ర , తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారాలు అందుకున్న డాక్టర్ శివన్న



**మడకశిర మార్చి 20 సీమ వార్త:** పట్టణంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడుగా డా. సి. శివన్న కు. ఉగాది పురస్కారం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది పరాభావ నామ సంవత్సరము ఉగాది పండుగ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా పుట్ట పర్తి నందు జిల్లాకలెక్టర్ శ్రీ శ్యాం ప్రసాద్ సమక్షంలో సాయి ఆరామం లో ఉగాధి వేడుకలు జరిగాయి. అందులో భాగంగా పంచాంగ శ్రవణం. కవిసమ్మేళనం. సాంస్కృతిక కార్యక్రమములు. జరిగాయి .ఈ కార్యక్రమం మునకు ముఖ్య అతిథి గా మనజిల్లా మంత్రి బీసీ శాఖ మాత్యులు శ్రీమతి సవితమ్మ పాలొగొన్నారు. అందులో భాగంగా కవిసమ్మేళ నము జరిపించారు ప్రభుత్వం తరుపున జరిగిన ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్. మంత్రివర్యులు కలిసి పండితులను కవులను కళాకారులను పురస్కారాలతో సన్మానించారు . కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం పట్ల మండలంలోని పాపసానపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, బుల్లసముద్రంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు రంగయ్య, వైబిహల్లి ఉపాధ్యాయుడు రంగనాథ్, ఉగ్ర నరసింహ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుని పరామర్శించిన వైకాపా నాయకులు

**మడకశిర మార్చ్ 20 సీమ వార్త**



నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం హిరేతుర్పి గ్రామం గొల్ల హట్టి నివాసంలో అనారోగ్యం కారణంగా కర్ణాటక రాష్ట్రంలోని తుంకూర్ జిల్లాలో ఆపరేషన్ చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకుని ఆరోగ్యపరంగా యోగక్షేమాలు అడిగి తెలుసుకోని వైకాపా నాయకుడు జంపన్న పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పార్టీ సమన్వయకర్త ఈరలక్కప్ప , గుడిబండ సర్పంచ్ కరుణాకర్ , వైకాపా నాయకులు శివకుమార్,తమ్మన్న బోరప్ప,చిత్తయ్య సర్పంచ్ శివన్న
పాల్గొని పరామర్శించడం జరిగింది.

## వడగండ్ల వానకు నష్టపోయిన పంటలను పరిశీలిస్తున్నఅధికారులు, నాయకులు



**అమరాపురం మార్చి 20 సీమవార్త:** అమరాపురం మండలంలో ఈనెల 18 తేదీన అకాల వర్షం పడి వీదురుగాలులు వడగండ్ల వాన పడి అగ్రహారం, వలస, హేమావతి, తమ్మడేపల్లి గ్రామాలలో గల రైతులకు వక్క,తమలపాకు, దానిమ్మ, బొప్పాయి, మామిడి, రాగి పంటలకు అపార పంటనష్టం వాటిల్లింది. ఈ సమాచారం మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిల ఆదేశాలమేరకు దెబ్బతిన్న తోటలను పరిశీలించడానికి ఉద్యాన అధికారి మహేష్ విచ్చేసి పరిశీలించారు. పై గ్రామాలలో రైతులకు అపార పంట నష్టం వాటిలిందని రైతులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆదుకోవాలని టిడిపి నాయకులు కోరారు. నష్టపోయిన ప్రతి రైతులకు న్యాయం చేయవలసిందిగా తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు ఈ కృష్ణమూర్తి, మాజీ టిడిపి కన్వీనర్ శివరుద్రప్ప, అమరాపురం మండల సింగల్ విండో అధ్యక్షులు గణేష్, మండల టిడిపి క్లస్టర్ కన్వీనర్ అగ్రహారం నవీన్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, సర్పంచ్ జితేంద్ర, మాజీ ఎంపీటీసీ లింగరాజ్ , బిఎస్ నాగరాజు, నిరంజన్ పాల్గొని రైతులకు ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రవి తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా శ్రీ చౌడేశ్వరి అమ్మవారి పంచమ జ్యోతుల మహోత్సవం



**సోమందేపల్లి మార్చి 20 సీమ వార్త** :ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీ చౌడేశ్వరి అమ్మవారి పంచమ జ్యోతుల మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఆలయ ధర్మకర్త డిసి ఈశ్వరయ్య ఆధ్వర్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగింది. శుక్రవారం తెల్లవారుజామున 3 గంటల నుండి జ్యోతి మహోత్సవానికి ఇతర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు



తరలివచ్చారు. పుర వీధులలో అమ్మవారి విగ్రహంను ఊరేగిస్తూ, తలపై జ్యోతులు పెట్టుకొని ఆనందం ఆడుతూ అమ్మవారి శ్లోకాలను పలుకుతూ తిరిగారు. పంచమ జ్యోతులను చూడడానికి పలు ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. డిఎస్పీ నర్సింగప్ప, సిఐ రాఘవన్, ఎస్ఐ సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.

## అంగరంగ వైభవంగా శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జ్యోతుల మహోత్సవం

**-- జ్యోతులను దర్శించుకున్న మంత్రి సవితమ్మ**







**సోమందేపల్లి మార్చి 20 సీమ వార్త** :తోగట వీర క్షత్రియల ఆరాధ్య దైవమైన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి జ్యోతుల ఉత్సవం మండలంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని భక్తులతో కలిసి ప్రార్థనలు చేశారు. మండల కేంద్రంలో ఇప్పటికే సుమారు రూ "3 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. భక్తుల కోరిక మేరకు జ్యోతులు మోసే పూర్వపు కట్ట అభివృద్ధి కోసం రూ"10 లక్షలు ఖర్చు చేసి అభివృద్ధి పనులు పూర్తి చేశామని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రజలు, నియోజకవర్గ ప్రజలందరికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఈ సందర్భంగా మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

## బ్రెయిన్ స్ట్రోక్ తో చేనేత కార్మికుడు మృతి - నివాళులు అర్పించిన బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్



**ధర్మవరం రూరల్ మార్చి 20 (సీమవార్త):** ధర్మవరం పట్టణంలోని రామ్ నగర్ నందు బ్రెయిన్ స్ట్రోక్ తో చేనేత కార్మికుడు చింతా శ్రీనివాసులు మృతి చెందారు. మృతుడు చేనేత మగ్గం నేసుకుంటు జీవనం సాగించేవాడు, చింత శ్రీనివాసుల పార్థివ దేహానికి పూలమాలలు వేసి బీజేపీ పట్టణ అధ్యక్షుడు జింకా చంద్రశేఖర్ ,గరుకు మల్లికార్జున, వార్డ్ ప్రజలు నివాళులు అర్పించారు. మృతునికి భార్య , ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు.ఈ విషయమై బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్ మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి మృతుని కుటుంబ ఆర్థిక వివరాలు తెలిపి ప్రభుత్వం నుంచి సహాయం అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దహన సంస్కారాలకు సంబంధించి అన్ని ఏర్పాట్లుకు పట్టణ బిజెపి నాయకులు సహకరించారు.

## మారెమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న వైకాపా నియోజకవర్గ సమన్వయకర్త

**మడకశిర మార్చి 20 సీమ వార్త**



నియోజకవర్గ పరిధిలోని గుడిబండ మండలం దాసరపల్లి గ్రామం రాంపురంలోని మారమ్మ హారతుల ఉత్సవలు అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు జరిగినాయి .ఈ కార్యక్రమం లో శుక్రవారం వైఎస్ఆర్సిపి పార్టీ సమన్వయకర్త ఈరలకప్ప గుడిబండ సర్పంచ్, కరుణాకర్, మాజీ ఎంపీటీసీ నరసింహామూర్తి,బోరప్ప, శివకుమార్దా,దాదాపీర్, గోవిందప్ప, కాంత్ రాజు, జంపయ్య,రామకృష్ణ, చిత్తయ్యా, మూడ్ల గిరియప్ప, చంద్రశేఖర్ అప్పన్న వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు మారమ్మ బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం జరిగింది .ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.

## రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన రూరల్ ఎమ్మెల్యే నాగేంద్ర సోదరుడు బి. వెంకటేష్ ప్రసాద్ తనిఖీ



**బళ్ళారి, మార్చి 20 సీమ వార్త:** గ్రామీణ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిచ్చే ప్రముఖ నాయకుడు, బళ్లారి గ్రామీణ నియోజకవర్గ ఎమ్మెల్యే నాగేంద్ర సోదరుడు అయిన బి. వెంకటేష్ ప్రసాద్, ముందరగి గ్రామాన్ని మీంచేరి గ్రామానికి కలిపే కీలకమైన రహదారి పనులను అధికారులతో కలిసి సందర్శించి, తనిఖీ చేశారు. ఈ సందర్భంగా, రహదారి పనుల పురోగతి, నాణ్యత మరియు సకాలంలో పూర్తి చేయడంపై ఆయన అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. గ్రామస్తులకు సుగమమైన రవాణా సౌకర్యాలను కల్పించడంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని ఆయన అధికారులను కఠినంగా హెచ్చరించారు. ఈ రోడ్డు అభివృద్ధి కేవలం స్థానిక ప్రజలకు మాత్రమే కాకుండా, వ్యవసాయ మరియు వ్యాపార కార్యకలాపాలకు కూడా ఎంతగానో దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు; పనులను త్వరగా పూర్తి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## డి హెచ్ పి ఎస్ వ్యవస్థాపకుడు ఎం.ఆర్ హనుమంతు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు



మడకశిర మార్చి 20 సీమ వార్త పట్టణంలో డిహెచ్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎమ్మార్ హనుమంతు ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిప్పు సుల్తాన్ యునైటెడ్ వ్యవస్థాపకుడు ఉమర్ ఫరూక్ మాట్లాడుతూ ముస్లిం , దళితులు సంఘటితం కావాలని ఆయన పిలుపునివ్వడం జరిగింది. ఇస్తారు విందు కార్యక్రమంలో వైకాపా నాయకులు రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి నీలకంతాపురం తిప్పేస్వామి, శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు నరసింహమూర్తి, ఎస్సీ జన సంఘ నాయకుడు కుళ్లాయప్ప,వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి టి.డి.పల్లి రంగనాథ్,పట్టణ వైకాపా నాయకులు ఎస్. బాబు, తాలూకా పబ్లిక్ వింగ్ అధ్యక్షులు సికిందర్, కర్ణాటక రాష్ట్రం దండోరా నాయకుడు రామకృష్ణ, హనుమంతరాయప్ప మరియు దళిత సంఘ నాయకులు ఇఫ్తార్ విందు లో భాగంగా పాల్గొనడం జరిగింది.

## జమ్మానిపల్లి గ్రామం లో ఉగాది ఉత్సవాల్లో ఉట్టి కొట్టె సంబరాల్లో పాల్గొన్న యువత



**మడకశిర మార్చి 20 సీమ వార్త:** మండల పరిధిలోని గౌడనహల్లి పంచాయతీ జమ్మానిపల్లి గ్రామం లో ఉగాది పండుగ సందర్భంగా శుక్రవారం వివిధ గ్రామాల నుండి వచ్చిన బంధువులు గ్రామస్తులు ఉగాది ఉత్సవాల్లో ఉట్టి కొట్టె కార్యక్రమం లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఏర్పాటుచేసిన వీర కార్యక్రమాల్లో గ్రామస్తులు పాల్గొని యువత చేపట్టిన అన్ని కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయడానికి కృషి చేయడం జరిగింది.

## ప్రీమియర్ లీగ్ సీజన్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్



**మడకశిర మార్చి 20 సీమ వార్త** :మండల పరిధిలోని గుండుమల పంచాయతీ కోతులగుట్ట గ్రామం లో కోతులగుట్ట ప్రేమియర్ లీగ్ సిజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించి ప్లేయర్ కు శుభాకాంక్షలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ . శుక్రవారం గుండుమల మాజీ సర్పంచ్ చంద్రప్ప టి ఎన్ ఎస్ ఎఫ్ తాలూకా అధ్యక్షులు కోతులుగుట్ట లోకేష,ఎంపీటీసీ పాండురంగప్ప, పంచాయతీ పార్టీ అధ్యక్షులు నాగరాజు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కోతులుగుట్ట గ్రామస్థులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి అమ్మవారి పంచమ జ్యోతుల మహోత్సవ కార్యక్రమంలో మాజీ మంత్రి ఉషశ్రీ



**సోమందేపల్లి మార్చి 20 సీమ వార్త** :మండల కేంద్రంలోని తొగట వీర క్షత్రియ ఆరాధ్య దైవమైన చౌడేశ్వరి అమ్మవారి పంచమ జ్యోతుల మహోత్సవానికి విచ్చేసిన మాజీ మంత్రి, జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీకు జెడ్పీటీసి అశోక్ గజమాలతో స్వాగతం పలికారు. అనంతరం చౌడేశ్వరి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోవిందమ్మ గారి శ్రీనివాసులు, వెంకట నారాయణరెడ్డి, బాబు, గట్ట మంజునాథ్, కుమార్, ఆదినారాయణ రెడ్డి, గుడిపల్లి కళ్యాణ్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ చౌడేశ్వరి అమ్మవారి పంచమా జ్యోతులను చూడడానికి చేసిన ప్రముఖులు



**సోమందేపల్లి మార్చి 20 సీమ వార్త** :మండల కేంద్రంలోని తొగట వీర క్షత్రియ ఆరాధ్య దైవమైన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి పంచమ జ్యోతులు శుక్రవారం ఆలయ ధర్మకర్త డిసి



ఈశ్వరయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ మహోత్సవంలో మంత్రి సవితమ్మ, ఎంపీ పార్థసారథి, మాజీ ఎంపీ, మాజీ మంత్రి, నిమ్మల క్రిష్టప్ప పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వారికి డిసి ఈశ్వరయ్య,డి సి నారాయణస్వామిలు పూలమాలలు వేసి శాలువా కప్పి సత్కరించారు. ఎంపీ పార్థసారథి కి తన స్వగృహంలో అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఈ కలయిక ప్రజలలో చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో ఎంపీ తనయుడు సాయి కళ్యాణ్, ఎంపీ అల్లుడు శశిభూషణ్, స్థానిక మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీ సిపిఎస్ ఈఏ చిలమత్తూరు మండల కార్యవర్గం ఎంపిక.

చిలుమత్తూరు మార్చి 20 సీమ వార్త.

పాత పెన్షన్ సాధనే లక్ష్యంగా ఏర్పాటైన ఏపీ సిపిఎస్ ఈఏ సంఘం యొక్క చిలమత్తూరు మండలం నూతన కార్యవర్గ ఎన్నికను జిల్లా అధ్యక్షులు నీలం అశోక్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణం నందు నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా నాయకులు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వారంలో సిపిఎస్ ను రద్దు చేస్తామనే అబద్ధపు హామీతో గత ప్రభుత్వం రాష్ట్ర ఉద్యోగులను మోసం చేసిందని , అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపు సిపిఎస్ పైన సరైన నిర్ణయం తీసుకుంటామని ప్రస్తుత కూటమి ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేస్తూ సిపిఎస్ రద్దు పై జరిగే పోరాటంలో ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులందరూ కలిసి ఐకమత్యంగా పోరాడటానికి కృషి చేస్తున్న ఏపీ సిపిఎస్ ఈఏ సంఘం లో అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రస్థాయి ఉపాధ్యాయ క్రికెట్ విజేత జట్టు సభ్యులు నీలం అశోక్ కి సభ్యులందరూ ఘనంగా సన్మానం చేయడం జరిగింది. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన మండల నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు ప్రకటించడం జరిగింది. గౌరవాధ్యక్షులుగా ఎం సుధాకర్, అధ్యక్షులుగా సి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శిగా జి సుధాకర్ ( సచివాలయం ) , ఆర్థిక ప్రధాన కార్యదర్శిగా ఎం ముత్యాలప్ప, అసోసియేట్ ప్రెసిడెంట్ గా పి సురేష్ కుమార్, మహిళా అధ్యక్షులుగా ఎ నాగమణి ( సచివాలయం ), ఉపాధ్యక్షులుగా యు ఉమాదేవి , సి వేణుగోపాల్, సి శరత్ కుమార్, వై సురేష్ బాబు, జిల్లా కౌన్సిలర్లుగా సాకే నరేంద్ర (సచివాలయం) , పి బాబ్జాన్ , ఎ విజయలక్ష్మి , పి మదన్మోహన్ (సచివాలయం), మండల కార్యవర్గ సభ్యులుగా సచివాలయ ఉద్యోగులు బి నాగార్జున , సి మాలింగప్ప , కె బాబజాన్ , నరేంద్ర రెడ్డి ఎన్నికయ్యారు. హాజరైన ఉద్యోగ ఉపాధ్యాయులందరూ వీరికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఆలీముల్లా, యుటిఎఫ్ నాయకులు వి శ్రీనివాసులు , లక్ష్మీపతి, సుబ్రహ్మణ్యం, పి శ్రీనివాసులు, ఏపిటిఎఫ్ 1938 నాయకులు గోపాల్ రెడ్డి , సుందర్ రాజు ,అతావుల్లా ఏపీటీఎఫ్ నాయకులు రవికుమార్ , గోరంట్ల మండలం నుండి ఏపీ సిపిఎస్ ఈఏ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, ట్రెజరర్ సోమిరెడ్డి, జిల్లా కౌన్సిలర్ నరేష్ కుమార్ మరియు ఉపాధ్యాయులు రామచంద్ర ,రమణ నాయక్, హర్షవర్ధన్ రెడ్డి , వెంకటరెడ్డి , ఉపేంద్ర, భూదేవి , రూసమ్మ తదితరులు పాల్గొన్నారు.




# భక్తిశ్రద్ధల మధ్య అంగరంగ వైభవంగా శ్రీ అక్కమ్మ దేవతల జాతర










- మండుటెండల్లో ఉపవాస వ్రతాలతో బోనాల సమర్పణ

భక్తులతో కిటకిటలాడిన జాతర -- అన్నప్రసాద కేంద్రాలు, వినోద కార్యక్రమాలు ఆకర్షణ

కళ్యాణదుర్గం, మార్చి 20 సీమవార్త:

కళ్యాణదుర్గం పట్టణ సమీప తూర్పు వైపున కొండకింద ఆలయంలో కొలువుదీరిన శ్రీ అక్కమ్మ దేవతలు ప్రాంత ప్రజల ఆరాధ్య దైవంగా వెలుగొందుతూ కళ్యాణదుర్గం ప్రాంతాన్ని సుభిక్షంగా కాపాడుతున్న దేవతలుగా భక్తుల పూజలు అందుకుంటున్నారు. ప్రతి సంవత్సరం ఉగాది పర్వదినం అనంతరం నిర్వహించే శ్రీ అక్కమ్మ దేవతల జాతర ఈసారి భక్తజన సందోహం మధ్య అత్యంత వైభవంగా జరిగింది. అక్కమ్మ దేవతలను కోర్కెలు తీర్చే అమ్మవారిగా విశ్వసించే భక్తులు ఆంధ్ర--కర్ణాటక ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో తరలివచ్చి జాతరలో పాల్గొన్నారు. మొక్కుబడులు ఉన్న భక్తులు ఉపవాస దీక్షతో మండుటెండ లను లెక్కచేయకుండా అలంకరించిన బోనాలను కాలినడకన ఆలయానికి తీసుకువచ్చి అమ్మవారికి భక్తిపూర్వ కంగా సమర్పించారు. తమ కోరికలు నెరవేరిన సందర్భంగా భక్తులు వెండి గొడుగులు, వెండి ఊయలలు వంటి విలువైన కానుకలను దేవతలకు సమర్పించడం విశేషంగా నిలిచింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు దర్శనంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చొరవతో ప్రత్యేక బార్కేడింగ్ ఏర్పాట్లు చేశారు.

జాతర ప్రాంగణం దుకాణాలతో కళకళలాడగా, ఉచిత అన్నప్రసాద వితరణ కేంద్రాలు భక్తులను ఆకట్టుకున్నాయి. మండుటెండలను దృష్టిలో ఉంచుకొని దారి పొడవునా ఏర్పాటు చేసిన చలివేంద్రాలు భక్తులకు ఉపశమనం కలిగించాయి. స్వచ్ఛంద సేవా సంస్థలు మొక్కలను పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాయి. ఇక చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్, జెయింట్ వీల్ వంటి వినోద కార్యక్రమాలు జాతరకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి సందర్శకులను అలరించాయి. మొత్తం మీద భక్తి, ఆనందం, ఉత్సాహం కలిసిన ఆధ్యాత్మిక వాతావరణంలో శ్రీ అక్కమ్మ దేవతల జాతర ఘనంగా ముగిసింది.

## ఉగాది ఉత్సవంగా నిమ్మల శ్రీధరుని ఎద్దుల పోటీలు..!!

గోరంట్ల మార్చి 20 సీమ వార్త.







ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గోరంట్ల పట్టణం లోని రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద మంత్రి సవితమ్మ అశీసులతో గోరంట్ల మండల టీడీపీ సీనియర్ నాయకులు నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో రాతి దూలం లాగుడు పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని గంగంపల్లి రోడ్డులో గల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఆలయ నిర్వాహకుల సహకారంతో ప్రత్యేక గ్రౌండ్ ఏర్పాటు చేసి జిల్లాస్థాయి రాతిదూలం లాగుడు పోటీలను నిమ్మల శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన రాతి దూలం లాగుడు పోటీలలో రాప్తాడు, ధర్మవరం, చెన్నేకొత్తపల్లి ప్రాంతాల నుంచి ఈ పోటిల్లో పాల్గొన్నారు. ఈ వేడుకలకు గోరంట మండల టిడిపి కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, జిల్లా కార్యదర్శి నరేష్, తెలుగు యువత మండల అధ్యక్షులు అచ్యుత్ చౌదరి, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, బొట్టు శ్రీనివాసులు, సింగిల్ విండో అధ్యక్షులు రవీంద్ర,అమర్, ఎస్ వి నారాయణ ల నేతృతంలో ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. పోటీల్లో ప్రథమ విజేతైన రాప్తాడు మండల బోయ భాస్కర్ కు 30వేలు, రెండవ విజేతైన ధర్మవరం ప్రాంత రవీందర్ రెడ్డికి 20 వేలు, మూడవ విజేతైన చెన్నేకొత్తపల్లి మండల వాసి నాగరాజుకు 10 వేలు నగదు బహుమతి తో పాటు మెమెంటోల్లను స్థానిక సీఐ బోయ శేఖర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోటీల నిర్వహకుడు టిడిపి నేత నిమ్మల శ్రీధర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత తెలుగు సాంప్రదాయాలను కాపాడాలన్న ఉద్దేశంతోపాటు పట్టణ ప్రజల సమక్షంలో ప్రతి ఏడాది నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది సైతం ఈ కార్యక్రమాలు చేపట్టాలన్న లక్ష్యంతో మంత్రి సవితమ్మ ఆశీస్సులతో వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ బోయ శేఖర్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ రవీంద్రనాయక్, కురుబ మహేంద్ర, రోహిత్, శ్రీశైలం శ్రీనివాసులు, సింగిరెడ్డిపల్లి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో వడగండ్ల వాన కురుగోడు ప్రాంతంలోపంట నష్టపోయిన ప్రాంతాలను సందర్శించిన డిసి నాగేంద్ర ప్రసాద్ కె.






బళ్లారి, మార్చి 20 సీమవార్త: కురుగుడు తాలూకాలోని బదనహట్టి, జెనికెహాల్ మరియు ముష్టగట్టె గ్రామాల్లో ఇటీవల కురిసిన వడగళ్ల వాన కారణంగా దెబ్బతిన్న వ్యవసాయ పంటలను జిల్లాధికారిఅనాగేంద్ర ప్రసాద్ కె. శుక్రవారం నాడు సందర్శించి పరిశీలించారు. రైతులు వేసుకున్న వరి, మొక్కజొన్న, జొన్న తదితర పంటలు చేతికి వచ్చిన దశలో గాలి వానకు, పొడగండ్లకు నేలకొరిగిపోవడంతో తమకు తీవ్ర నష్టం వాటిల్లిందని స్థలానికి చేరుకున్న పలువురు రైతులు డిసి తో వాపోయారు. దీనికి స్పందించిన ఆయన పంట నష్టం వివరాలను సేకరించి ప్రభుత్వానికి నష్టపరిహారానికై సిఫార్సు చేస్తామని డిసి నాగేంద్రప్రసాద్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కురుగుడు తహసీల్దార్ టి. నరసప్పతో పాటు తాలూకా వ్యవసాయ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

## యువతకు అండగా కూటమి ప్రభుత్వం

-- జాబ్ క్యాలెండర్ ఉగాది కానుక... టిడిపి మాజీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ.



పుట్టపర్తి మార్చి 20 సీమ వార్త.

యువగళం పాదయాత్రలో నారా లోకేష్ బాబు హామీ ఇచ్చిన ప్రకారం ఉగాదిని పురస్కరించుకుని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం అభినందనీయమని తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేసిన కూటమి ప్రభుత్వం. ఇప్పటికే మెగా డీఎస్సీ ద్వారా 16వేల ఉపాధ్యాయుల పోస్టులు, 6 వేల కానిస్టేబుల్ పోస్టులు, వివిధ ప్రభుత్వ శాఖల్లో 9 వేల పోస్టులను కూటమి ప్రభుత్వం భర్తీ చేసింది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వడం శుభ పరిణామమని తెలిపారు.

గత ప్రభుత్వం పై విమర్శలు చేస్తూ, యువతకు అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో పారదర్శకంగా, వేగంగా నియామకాలు జరుగుతాయని, యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మోహన, గంగాద్రి, కేశవ, చెనరాయుడు, రమణ, సూరి, మన్సూర్, జయ, రాజు, సోము, బాబ్జాన్, వీర, రాఘవ, నారాయణ, వరుణ్, తేజ, నవీన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలపై అధికారులు పరిశీలన......





నంబులపూలకుంట: నంబుల పూలకుంట మండలంలోని పి. కొత్తపల్లి, ఎన్ పి కుంట గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి వి లోకేశ్వర రెడ్డి, అలాగే వెలిచెలమల గౌకనపల్లి, మరికొమ్మదిన్నె, ఎన్ పి కుంట గ్రామాల్లో ఉద్యాన అధికారి ప్రతాప్ రెడ్డి అకాల వర్షాలకు, వడగండ్ల వాన మరియు ఈదురుగాలులకు దెబ్బతిన్న పంటలను ఆయా అధికారులు ఆయా గ్రామాల్లో సందర్శించారు. ముఖ్యంగా వ్యవసాయ పంటలకు సంబంధించి మండల వ్యాప్తంగా మొక్కజొన్న 60 ఎకరాలు సాగులో ఉండగా పి కొత్తపల్లి మరియు ఎన్ పి కుంట గ్రామాల్లో 7 మంది రైతులకు గాను 10 ఎకరాలలో 33 శాతం కంటే అధికంగా మొక్కజొన్న పంట నష్టపోయినట్లు అధికారులు గుర్తించి ప్రాథమిక నివేదికను జిల్లా వ్యవసాయ కార్యాలయానికి పంపినట్లు తెలిపారు. అలాగే ఉద్యాన పంటలకు సంబంధించి మండల వ్యాప్తంగా దాదాపు 300 ఎకరాలలో సాగు చేస్తున్న మామిడి తోటల్లో వడగండ్లు మరియు ఈదురు గాలుల దెబ్బకు పిందె మరియు కాయలు అధిక మొత్తంలో నేలరాలినట్లు ఉద్యాన అధికారి ప్రతాప్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ మరియు ఉద్యాన అధికారులతో పాటు రైతు సేవా కేంద్ర సిబ్బంది హరి, శ్రీకృష్ణ నాయక్ మరియు రైతులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగను ప్రశాంతగా జరుపుకుందాం

.....మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపు



ధర్మవరం, మార్చి 20 సీమ వార్త

రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీ సోదర సోదరీమణులందరికీ పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... పవిత్ర రంజాన్ నెల ముస్లిం సోదరులకు ఆధ్యాత్మిక శుద్ధి, నియమ నిష్ఠలు, ఉపవాస దీక్షలతో కూడిన మహత్తరమైన కాలమని పేర్కొన్నారు. ఉపవాసం ద్వారా మనసును, ఆత్మను పవిత్రం చేసుకోవడం మాత్రమే కాకుండా, సమాజంలో సేవాభావం, దాతృత్వం, సహనాన్ని పెంపొందించుకోవడానికి ఈ పవిత్ర కాలం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రంజాన్ పండుగ మనుషుల మధ్య ప్రేమ, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే గొప్ప సందేశాన్ని అందిస్తుందని మంత్రి తెలిపారు. పేదలకు జకాత్ రూపంలో సహాయం చేయడం, అవసరంలో ఉన్నవారిని ఆదుకోవడం వంటి మంచి సంప్రదాయాలు సమాజంలో సమానత్వాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. రాష్ట్రంలోని ముస్లింలందరూ ఈ పవిత్ర రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని మంత్రి ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ పరస్పర సహకారంతో, సౌహార్దంతో ముందుకు సాగాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం మరింత బలపడేలా ఈ పండుగను నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు.

## బాబుతోనే జాబు అదే నిజం..!"



సోమందేపల్లి మార్చి 20 సీమ వార్త

బాబుతోనే జాబు గ్యారంటీ అనే నినాదాన్ని నిజం చేస్తున్నామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఏటా ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి నిరుద్యోగ యువతను జగన్ మోసం చేస్తే, టీచర్, పోలీసు, ఇతర ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి మంత్రి నారా లోకేశ్ మాట నిలబెట్టుకున్నారని కొనియాడారు. అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న మాటను నిలబెట్టుకుంటామని మంత్రి సవిత స్పష్టంచేశారు.సోమందేపల్లి మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీనీ అమలు చేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ పథకాలు విజయవంతం చేశామని, ఉగాది సందర్భంగా దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం కోసం దివ్యాంగుల శక్తి పథకానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారని తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచిత ఇసుక, అన్న క్యాంటీన్లు, పల్లె పండుగ పేరుతో గ్రామాల్లో సీసీ, బీటీ రోడ్ల నిర్మాణం, రాష్ట్ర వ్యాప్తంగా రహదారుల నిర్మాణం ఇలా అభివృద్ధిని, సంక్షేమాన్ని సీఎం చంద్రబాబు పరుగులు పెట్టిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు.

**మాట నిలబెట్టుకున్న లోకేశ్**

ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామంటూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని మంత్రి నారా లోకేశ్ నిలబెట్టుకున్నారని మంత్రి సవిత తెలిపారు.10,060 ఉద్యోగాల భర్తీకి ఉగాది సందర్భంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేశారన్నారు. ఇది రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు శుభవార్తని అన్నారు. అధికారంలోకి రాగానే 16 వేలకు పైగా టీచర్ పోస్టులు భర్తీకి మెగా డీఎస్సీ నిర్వహించారన్నారు. జగన్ సహా వైసీపీ నాయకులు కోర్టుల్లో ఎన్ని కేసులు వేసినా, వాటిన్నింటినీ అధిగమించి మెగా డీఎస్సీ నిర్వహించారని మంత్రి నారా లోకేశ్ ను కొనియాడారు. అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న మాటను నిలబెట్టుకుంటామని మంత్రి సవిత స్పష్టం చేశారు. బాబుతోనే జాబ్ గ్యారంటీని అనే నినాదాన్ని మాటలతో సరిపెట్టకుండా నిజం చేస్తున్నామన్నారు. ఏటా ఉద్యోగాలు భర్తీ చేస్తామంటూ నిరుద్యోగ యువతను జగన్ మోసం చేశారని మండిపడ్డారు.

**ఘనంగా చౌడేశ్వరీ దేవి పంచమ జ్యోతుల మహోత్సవం**

సోమందేపల్లిలో వెలసిన చౌడేశ్వరీ దేవిని మంత్రి సవిత సందర్శించారు.జాతర ఘనంగా భక్తిశ్రద్ధలతో జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులను అభినందిస్తూ జాతర సజావుగా నిర్వహణకు ఆలయం వరకూ సీసీ రోడ్డు నిర్మించినట్లు తెలిపారు. సోమందేపల్లి మండల కేంద్రంలో రూ"2.50 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి కల్పన వంటి అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. రాష్ట్రంపై చౌడేశ్వరీ దేవి కృప ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.మంత్రి సవిత వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు, చౌడేశ్వరీ దేవి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇది ఫేక్, రివిజన్, ప్యాబ్రికేటెడ్ బడ్జెట్

## ఒక్కో కుటుంబంపై రూ.9 లక్షల అప్పుమోపారు

రైజింగ్ తెలంగాణ అంటే నిరుద్యోగంలో రైజింగ్ అవుతున్నాం. ఇది ఫేక్, రివిజన్, ప్యాబ్రికేటెడ్ బడ్జెట్ అని తెలంగాణ జాగృతి నేత కవిత అన్నారు. రైజింగ్ తెలంగాణ అంటే నిరుద్యోగంలో రైజింగ్ అవుతున్నాం. 56 శాతం జనాభా ఉన్న బీసీలకు ఇచ్చింది 4 శాతం నిధులే. తెలంగాణ ఉద్యమకారులను పూర్తిగా విస్మరించారని అన్నారు. ఎంబీసీ మినిస్ట్రీ, ఎంబీసీలో వెనుబడిన కులాలకు కార్పొరేషన్లు అన్నారు. ఆ దిశగా ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఈ రాష్ట్రంలో గిరిజన మంత్రి లేని మొదటి ప్రభుత్వం ఇది. మైనార్టీ మంత్రి కూడా మొన్నటి వరకు లేడు. దీనిపై మేము పోరాటం చేస్తే అజారుద్దీన్ కు మంత్రి పదవి ఇచ్చారు. కచ్చితంగా లంబాడా మినిస్టర్ ను కూడా నియమించాలని డిమాండ్ చేస్తున్నాంమని అన్నారు. ఇక 22 లక్షల 50 వేల ఇళ్లు కడతామని చెప్పి వాటికి 5,500 కోట్లు మాత్రమే కేటాయించారు. గతే బడ్జెట్ లో 12 వేల కోట్లు కేటాయిస్తే ఈ సారి 7 వేల కోట్లు తగ్గించారు. అందుకే ఇది విజన్ బడ్జెట్ కాదు. రీ విజన్ బడ్జెట్ మాత్రమే అంటున్నా. 20 వేల కోట్లు అప్పులు రీస్ట్రక్చర్ చేసుకునేలా చేశామని ముఖ్యమంత్రి గొప్పలు చెబుతున్నారు. కేంద్రం ఇచ్చే గ్రాంట్ దాదాపు 20 వేల కోట్లు అని గత బడ్జెట్ లో చెప్పారు. వచ్చింది మాత్రం 11 వేల 120 కోట్లు మాత్రమేనని అన్నారు.

## మీ ప్రత్యేకతను చూపినప్పుడే విజయం

**ప్రజాప్రయోజనమే లక్ష్యంగా పని చేయాలి**

**గ్రూప్- 1కు ఎంపికైన వారికి హైడ్రా కమిషనర్ దిశానిర్దేశం**

**హైదరాబాద్ :** 'ఎంతో కష్టపడి చదువుకుని గ్రూప్ - 1 ఉద్యోగాలకు ఎంపికయ్యారు. పలు శాఖల్లో అధికారులుగా మీరు విధులు నిర్వహించనున్నారు. మీనే మీ విభాగాల్లో ప్రత్యేకతను చాటాలి. అధికారులపై ప్రజలకు నమ్మకం కలిగేలా మీ చర్యలుండాలి. మీ ప్రతి చర్య పారదర్శకంగా ఉండాలి.. ప్రజాప్రయోజనమే లక్ష్యంగా ఉండాలి. ప్రజలకు పూర్తి అవగాహన ఉంటే.. పరిపాలన సులభమౌతుంది. వారి మద్దతు కూడా సంపూర్ణంగా అందుతుంది. చరిత్రను ఫాలో అయి.. మీ విభాగాల్లో ఎవరికి వారు కొత్త చరిత్రను సృష్టించాలి ' అని హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు అన్నారు. గ్రూప్ -1 కేడర్‌కు ఎంపికైన ఉద్యోగుల శిక్షణ కార్యక్రమంల భాగంగా శుక్రవారం డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో హైడ్రా కమిషనర్ మాట్లాడారు. హైడ్రా కార్యకలాపాలను వివరించారు. ఆదిలో హైడ్రా ఎదుర్కొన్న సవాళ్లను.. వాటిని అధిగమించిన తీరును తెలిపారు. హైడ్రా అంటే ప్రజల్లో పూర్తిగా అవగాహన రావడంతో తాము చేపట్టే కార్యక్రమాలకు పూర్తి స్థాయి మద్ధతు లభిస్తోందన్నారు. సామాజిక మాధ్య మాల్లో గమనిస్తే.. హైడ్రా అంటే ఆదిలో దాదాపు 70 శాతం నెగిటివిటీ కనిపించేది.. ఇప్పుడా శాతం రివర్స్ అయ్యిందన్నారు. 85 శాతం మంది హైడ్రా పట్ల సానుకూల దృక్పథంతో ఉన్నారన్నారు. ఇదంతా ప్రజలకు అర్థమయ్యేలా మన కార్యకలాపాలు సాగించడం.. గ్రౌండ్‌మీద ఫలితాలు చూపించడంతో సాధ్యమైందన్నారు.

## అట్టహాసంగా రాష్ట్రస్థాయి వృషభరాజముల బండలాగుడు పోటీలు

**కోడుమూరు :** పోటీలను ప్రారంభించిన మాజీ కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, వైఎస్ఆర్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కోడుమూరు నియోజకవర్గ కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ వల్లేలాంబ దేవి తిరుణాల మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి,కోట్ల కళావతమ్మ జ్ఞాపకార్థం, రాష్ట్రస్థాయి వృషభరాజుల బండలాగుడు పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్ఈసీ సభ్యుడు, మాజీ కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మణిగాంధీ,కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్ తో కలిసి ఈ పోటీలను ప్రారంభించారు.ముందుగా కోడుమూరు పాత బస్టాండ్‌లోని కోట్ల సర్కిల్ నుంచి వల్లేలాంభదేవి ఆలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో

## పంచాంగం పట్ల భయం వద్దు... దానివల్ల జీవితానికి సంబంధించిన ప్రణాళికను ముందుగానే రూపొందించుకోవచ్చు - డాక్టర్ ఎ. మహేష్ శర్మ

**బళ్లారి, మార్చి 20 సీమ వార్త:** వివిధ రాశుల భవిష్యత్తు పంచాంగంలో పొందుపరచబడి ఉంటుందని, దీని గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని; పంచాంగం గురించి తెలుసుకోవడం ద్వారా జీవిత భవిష్యత్తుకు సంబంధించి సరైన ప్రణాళికలను రూపొందించుకోవడం సాధ్యమవుతుందని నాగలకురేకు చెందిన డాక్టర్ మహేష్ శర్మ తెలిపారు. 'శ్రీ పరాభవ' నామ సంవత్సర నూతన సంవత్సర శుభ సందర్భంగా, బళ్ళారిలోని 'రాఘవ కళామందిరం'లో 'రాఘవ మెమోరియల్ అసోసియేషన్' ఆధ్వర్యంలో నిర్వహించిన 'పంచాంగ శ్రవణ' కార్యక్రమంలో డాక్టర్ మహేష్ శర్మ పంచాంగ పఠనం చేసి, ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సంవత్సరపు రాశుల ఫలితాలు, వర్షపాతం మరియు రాజకీయ పరిస్థితులను వివరిస్తూ... ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, అలాగే



పసుపు రంగు వస్తువుల (పసుపు, పసిడి వంటివి) ధరలు తగ్గుముఖం పడతాయని ఆయన పేర్కొన్నారు.

పంచాంగ రచయిత, బళ్ళారిలోని నాగలకురే నివాసి అయిన డాక్టర్ ఎ. మహేష్ శర్మతో పాటు... సంస్థ గౌరవ అధ్యక్షుడు కె. చన్నప్ప, అధ్యక్షుడు కె. కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు హెచ్. విష్ణువర్ధన్ రెడ్డి, బానాపూర్ రమేష్ గౌడ, కోశాధికారి పి. ధనంజయ – వీరందరూ కలిసి



శ్రీరాముని చిత్రపటానికి పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎన్. బసవరాజు ప్రార్థన చేయగా, ఎన్. ప్రకాష్ కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను చేపట్టారు. అనంతరం, సంస్థ కార్యవర్గ సభ్యులు, కార్యనిర్వాహక కమిటీ సభ్యులు, జీవితకాల సభ్యులు మరియు కళాభిమానులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## గ్యాస్‌పై టెన్షన్..!!



అనంతపురం, మార్చి 20 :సీమ వార్త

వినియోగదారులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, సరిపడా గ్యాస్ నిల్వలున్నాయని, ఆన్లైన్లో బుక్ చేసుకున్న వారికి సకాలంలో గ్యాస్ పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ స్పష్టం చేశారు. శుక్రవారం అనంతపురం రూరల్ పరిధిలోని ఆలమూరు వద్దనున్న ఉమా భారతీ ఇండియన్ గ్యాస్ గోడౌన్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఇందులో భాగంగా స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవసరం ఉన్న వినియోగదారులకు గ్యాస్ పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. యధావిధిగా గ్యాస్ సరఫరా చేయడం జరుగుతోందన్నారు. గ్యాస్ పంపిణీలో ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. వినియోగదారులు అనవసరంగా గ్యాస్ బుక్ చేయవద్దన్నారు. ఆన్లైన్లో బుక్ చేసుకోవాలని, ఓటీపీ ద్వారా డెలివరీ చేయడం జరుగుతుందన్నారు. ఏజెన్సీల వద్దకు వెళ్లి బుక్ చేసుకోవాల్సిన అవసరం లేదని, ఎవరు ఏజెన్సీల వద్దకు రావద్దని, ఇంటి వద్దనే గ్యాస్ సిలిండర్ డోర్ డెలివరీ చేయడం జరుగుతుందని తెలిపారు. అవసరమైన స్టాక్ అందుబాటులో ఉందని, ఎవరు ఆందోళన చెందవద్దన్నారు. పట్టణ ప్రాంతాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో మైక్ ల ద్వారా చెత్త సేకరణకు వచ్చే వాహనాల్లో ప్రచారం చేయించాలని, ఈ విషయమై నగరపాలక సంస్థ కమిషనర్, డిపిఓలతో మాట్లాడి గ్యాస్ అందుబాటులో ఉంది, ఎవరూ ఆందోళన చెందవద్దు అనేది విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా తహసీల్దారులు వారి మండలాల్లో గ్యాస్ ఏజెన్సీలను తనిఖీ చేయమని చెప్పామని, ఈరోజు ఆయా మండలాల్లో క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయడం జరిగిందన్నారు. ఎక్కడ గ్యాస్ బ్లాక్ మార్కెటింగ్ కు వెళ్లకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వీఆర్వోలు జిల్లాలో ఉన్న 50 ఏజెన్సీలలో అందుబాటులో ఉండాలని, గ్యాస్ సరఫరాని మానిటర్ చేయాలన్నారు.

**పవన్ గ్యాస్ ఏజెన్సీ తనిఖీ..:**

అనంతరం జిల్లా కలెక్టర్ నగరంలోని ఏపిహెచ్బి కాలనీలోని పవన్ గ్యాస్ ఏజెన్సీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపెనింగ్ బ్యాలెన్స్ ఎంత ఉంది, యావరేజ్ సేల్స్ ఎలా ఉంది, తదితర వివరాలను అడిగి తెలుసుకుని ఆన్లైన్లో గ్యాస్ బుకింగ్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ వెంకటేశ్వర్లు, సిఎస్డిటి సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి.. సంక్షేమం.. ప్రభుత్వానికి రెండు కళ్ళు!





పుట్టపర్తి మార్చి 20 సీమ వార్త.

పుట్టపర్తి పట్టణంలోని సాయి ఆరామంలో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో శ్రీ పరాభవ నామ ఉగాది పర్వదిన వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. అడుగడుగునా తెలుగు సంప్రదాయం ఉట్టి పడిన ఉగాది వేడుకలకు ముఖ్య అతిథిగా మంత్రి సవిత, విశిష్ట అతిథిగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఆత్మీయ అతిథులుగా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ఏఎస్పీ అంకిత సురానా, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, డీఆర్వో విజయ సారథి, ఆర్డీవో సువర్ణ, పర్యాటక శాఖ అధికారి నరసయ్య, ప్రతాప్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉండేవారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన కూడా రాయల సుపరిపాలనను గుర్తుకు తెస్తోందన్నారు. శాంతి భద్రతలతో పాటు, ఉద్యోగ, ఉపాధి కల్పన ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథకం దిశగా నడిపిస్తున్నారని మంత్రి కొనియాడారు. జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదనం అంటే మొదట గుర్తుకొచ్చే పండుగ ఉగాది అన్నారు. ఆబాల గోపాలం ఉగాది వేడుకల్లో పాలు పంచుకోవడం ఆనందదాయకమన్నారు. జిల్లాను సమగ్ర అభివృద్ధి దిశగా నడిపించడంతోపాటు, పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. మనుషులను కలిపే గొప్ప వేడుకలన్నారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ మాట్లాడుతూ తెలుగు నేలపై ఉగాది సంబరాలు కుటుంబ సంబంధాలను బలోపేతం చేస్తున్నాయన్నారు. ప్రతిఒక్కరూ సంప్రదాయ వస్త్రధారణలో ఉగాది వేడుకలకు హాజరు కావడం చూడముచ్చటగా ఉందన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ సత్యసాయిబాబా నడయాడిన పుట్టపర్తి నేలకు గొప్ప మహత్యం ఉందన్నారు. ప్రాచీన కళలు, సాహిత్యం, సంప్రదాయాల మేలు కలయికగా అద్భుతంగా ఉగాది వేడుకలు నిర్వహించారని జిల్లా యంత్రాంగాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం ఉగాది పచ్చడిని అందరికీ పంచి పెట్టారు. ప్రత్యేక పూజల అనంతరం నిర్వహించిన పంచాంగ శ్రవణం, ఉగాది కవి సమ్మేళనం ఆలోచింపజేశాయి. వివిధ రంగాలలో సుదీర్ఘ సేవలందించిన ఏలూరు వెంకన్న సాహిత్యం, డాక్టర్ జాగర్లపూడి శ్యామసుందర శాస్త్రి వ్యాఖ్యాన రంగం, పరిసె సుధాకర్, పోస్ట్ మెన్ అల్లా బకాష్ ను మంత్రి, కలెక్టర్ తదితరులు ఘనంగా సత్కరించారు. కవులు జాబిలి జయచంద్ర, డాక్టర్ ఉద్దండం చంద్రశేఖర్, వల్లం రమేష్ బాబు, కొండసాని రజిత, డాక్టర్ శివన్న, శోభామణి, మాణిక్యం ఇషాక్, ముద్ద రంగప్ప ఆలపించిన కవితలు అలరించాయి. చిన్నారులు రామ లాలిత్య, మానస బృందం ప్రదర్శించిన కూచిపూడి స్వాగత నృత్యాలు, బాలికల కోలాటం ఎంతగానో ఆకట్టుకున్నాయి. కవులు, కళాకారులను మంత్రి ఆత్మీయంగా సత్కరించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నలుగురు అర్చకులకు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ క్రాంతి, డీఈవో కిష్టప్ప, పర్యాటక శాఖ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ పద్మనాభం, శ్రీకాళహస్తి ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే సింధూర రెడ్డి పీఏ



లక్ష్మీనారాయణ, నాట్యాచార్యులు బాబూ బాలాజీ, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## సన్నిధి రమేష్‌కు ఘన సత్కారం

**తిరుమలలో సన్నిధి శరభయ్య మఠం ఏర్పాటు చేయాలి....**

**యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ కార్యదర్శి పూల వెంకటాద్రి యాదవ్ డిమాండ్...**

**రేణిగుంట :** కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారి తొలి దర్శనం మరియు మలి దర్శనం ముగించుకున్న అనంతరం, సన్నిధి రమేష్ మామ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ కార్యదర్శి పూల వెంకటాద్రి యాదవ్, ధర్మవరం రాజన్న, గడ్డమడుగు రఘురామయ్య, లోకేష్ కలిసి రమేష్ మామ ని ఆత్మీయంగా పలకరించి, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.? సమితి జాతీయ కార్యదర్శి పూల వెంకటాద్రి యాదవ్ మాట్లాడుతూ, తిరుమలలో సన్నిధి శరభయ్య పేరిట ప్రత్యేకంగా ఒక మఠాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే టీటీడీ పాలకమండలిలో సన్నిధి యాదవులకు సంబంధించి ఒకరికి శాశ్వతంగా బోర్డు మెంబర్‌గా అవకాశం కల్పించాలని, ఈ మేరకు టీటీడీ బోర్డు తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరారు. స్వామి వారి సేవలో తరతరాలుగా కొనసాగుతున్న యాదవుల హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం మరియు టీటీడీపై ఉందని ఆయన స్పష్టం చేశారు. భక్తిభావంతో పాటు సామాజిక హక్కుల సాధన దిశగా సాగిన ఈ భేటీ ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది.